www.vaarthavedhikasurya.com
RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME


తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 13 | మంగళవారం | 17, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥




# రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం

- తెలంగాణ ముఖ్యమంత్రిగా నాకు ఇంతకంటే ఇంకేం కావాలి
- రైతులు పంట మార్పిడి చేయండి
- కొంతకాలమైనా సమయం ఇవ్వరా ? సరిదిద్దుకోనివ్వరా?
- పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుంది
- రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 16 (వార్త వేదిక సూర్య): రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు. ఎమ్మెల్యేగా గెలవాలన్నా, పార్లమెంటుకు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతులు అండగా ఉంటేనే సాధ్యం. గతంలో పదవులు అనుభవించినవాళ్లు, పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయనివారు వీధి వీధినా నాటకాలకు బయలుదేరారు. పదేళ్ల పాలనలో నెత్తిమీద అప్పు చేతిలో చిప్ప పెట్టారు. వాళ్లు పదేళ్లలో చేసిన విధ్వంసం వందేళ్లయినా కోలుకోలేని పరిస్థితి. తెలంగాణ రాష్ట్రాన్ని దిగజారిన ఆర్థిక వ్యవస్థగా మార్చి మనకు అప్పగించారు. అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించారు. ఫీజు రీయింబర్స్ మెంట్, రైతు రుణమాఫీ చేయలేని పరిస్థితికి తీసుకొచ్చారు.వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన ప్రభుత్వం ఆనాటి ప్రభుత్వం. వరి వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత మాది అని చెప్పిన ప్రభుత్వం మా ప్రజా ప్రభుత్వం. పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు రైతులను సన్న వడ్లు పండిం చేందుకు ప్రోత్సహించాం. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ప్రక టించి రాష్ట్రంలో 60 శాతం సన్న వడ్లు పండించేలా ప్రోత్స హించాం. మీరు సన్న వడ్లు పండించడం వల్లే ఇవాళ పేదలకు సన్నంబియ్యం అందించ గలుగుతున్నాం. వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. తెలంగాణ ముఖ్యమంత్రిగా నాకు ఇంతకంటే ఇంకేం కావాలి? పదేళ్లలో 8లక్షల 20 వేల కోట్ల అప్పు మా నెత్తిపై మోపి నడుం వంగిపోయే పరిస్థితి తెచ్చారు.



అప్పులు మన నెత్తిపై పెట్టి ఇవాళ మనల్ని విమర్శలు చేస్తున్నారు. ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ.. ముందుకు వెళుతున్నాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించేందుకు

మిగతా 2లో..



## వైద్య కళాశాలల పనులపై కార్యాచరణ ప్రణాళిక

- కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ
- మూడేళ్లలో అన్ని కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో ఉండాలి
- నర్సింగ్ కళాశాలల్లో ఆప్షనల్‌గా జపనీస్ ఉండాలి
- వైద్యారోగ్య సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
- ప్రతి నెల వైద్యారోగ్య, విద్యా శాఖలపై సమీక్ష

హైదరాబాద్, జూన్ 16(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి... ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు... ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న

మిగతా 2లో..

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు..?

- మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ అసహనం



హైదరాబాద్,జూన్16(వార్త వేదిక సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని

మిగతా 2లో..




## 15 ఏళ్ల తర్వాత జన గణన

నోటిఫికేషన్ విడుదల చేసిన హోంశాఖ

న్యూఢిల్లీ,జూన్16(వార్త వేదిక సూర్య): దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు ప్రక్రియ

మిగతా 2లో..

## తెలంగాణ ప్రయోజనాల కోసం వందసార్లైనా జైలుకు పోతా

- బీఆర్ఎస్ నేతలను వేధిస్తూ రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం
- అందాల పోటీలతో రాష్ట్రం పరువును కాంగ్రెస్ తీసింది
- 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు పోతున్న కాంగ్రెస్
- ప్రజలందరి ముందు లై డిటెక్టర్ పరీక్షకు రమ్మంటే రాని పిరికిపంద రేవంత్ రెడ్డి
- ఫార్ములా కేసులో వంద సార్లు పిలిచినా వెళతాను. వంద సార్లు నిజమే చెప్తాను
- ఏసీబీ విచారణకు వెళ్లే ముందు మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,జూన్ 16(వార్త వేదిక సూర్య): ఫార్ములా ఈ రేసు కేసులో తనను అరెస్ట్ చేయించే ఆలోచనలో రేవంత్ రెడ్డి ఉన్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడం కోసం తీసుకున్న నిర్ణయం కారణంగా ఒకసారి కాదు వందసార్లు జైలుకు వెళ్లడానికి కూడా తాను సిద్ధమే అని స్పష్టం చేశారు.



ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ఫార్ములా ఈ రేసు ను హైదరాబాద్ తీసుకొచ్చి నగర ప్రతిష్టను ఇనుమడింపచేసింది కేసీఆర్ ప్రభుత్వం అయితే అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని

మిగతా 2లో..

## తలదించుకునే పని చేయలేదు.. తెలంగాణ ప్రతిష్ట పెంచాను

- నాలుగు గోడల మధ్య కాదు నాలుగు కోట్ల మంది ముందు ఫార్ములా రేసు గురించి చర్చిద్దామంటే రేవంత్ రెడ్డి పారిపోయిండు
- రెండో సంవత్సరం కూడా రేసు హైదరాబాద్‌లో నిర్వహించాలన్నది ప్రభుత్వ విధానపర నిర్ణయం
- పైసా అవినీతి లేని తుపేల్ కేసులో ఏసీబీతో విచారణ జరపడం దద్దమ్మ రాజకీయం
- ఏసీబీ విచారణ తరువాత తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,జూన్ 16(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రతిష్టను ఆకాశమంత ఎత్తుకు తీసుకుపోయే పని చేశానే కాని తాను ఎలాంటి తప్పు, తలదించుకునే పని చేయలేదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు. నాలుగు గోడల



మధ్య కాదు నాలుగు కోట్ల మంది ముందు ఫార్ములా ఈ రేసు గురించి అసెంబ్లీలో చర్చిద్దామంటే, రేవంత్ రెడ్డి పారిపోయిండని విమర్శించారు. ఏసీబీ విచారణ తరువాత తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, దేశంలో ఏ రాజకీయ నాయకుడు సాహసించని లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని తానంటే, రావడానికి రేవంత్ రెడ్డికి ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. మొదటి సంవత్సరం ఫార్ములా రేసు విజయవంతం కావడంతో, రెండవ సంవత్సరం కూడా ఎలాగైనా హైదరాబాద్ లోనే నిర్వహించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం

మిగతా 2లో..



## స్కిల్ వర్సిటీ అభివృద్ధికి సహకరించండి

- కేంద్ర మంత్రి జయంత్ చౌదరికి విజ్ఞప్తి
- నైపుణ్యాభివృద్ధికి కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధం
- మెగా జాబ్/స్కిల్ అండ్ లోన్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,జూన్ 16(వార్త వేదిక సూర్య): తెలంగాణను “స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబల్”గా మార్చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరిని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా), డిపార్టమెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్(తెలంగాణ) సంయుక్త ఆధ్వర్యంలో బషీర్ బాగ్ లోని పీజీ లా కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్/స్కిల్ అండ్ లోన్ మేళాను కేంద్రమంత్రి జయంత్ చౌదరితో కలిసి మంత్రి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు.

తెలంగాణ యువత ప్రతిభే

మిగతా 2లో..

## పోలవరం మార్పులను తిరస్కరించండి

- ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు
- అనుమతులు లేకుండానే ప్రాజెక్టుల విస్తరణ
- ఆమోదం పొందిన సామర్థ్యం కేవలము 8,123 క్యూసెక్కులే
- కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ కు మంత్రి ఉత్తమ్ లేఖ



హైదరాబాద్,జూన్16(వార్త వేదిక సూర్య): పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన టి.ఓ.ఆర్ మార్పులను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం కేంద్ర పర్యావరణ,అటవీ శాఖామంత్రి భూపేంద్ర యాదవ్ కు బహిరంగ లేఖ రాశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ అనుమతులతో పాటు ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని,ఇది ముమ్మాటికి పక్క రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్ల చేస్తున్నాయన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టుల విస్తరణకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు.

గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తో పాటు సాంకేతిక సలహా మండలి సూచనలకు విరుద్ధంగా అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖా నుండి 2005 అక్టోబరు 25 న జె-12011/74/2005- IA -1 ద్వారా అనుమతి లభించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాలక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండానే భారీ మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆయన ఆరోపించారు. ఇదే విషయమై 2011 ఫిబ్రవరి 8 న కేంద్రం పనులను నిలిపి వేయాలంటూ ఉత్తర్వులు

మిగతా 2లో..




## దేశంలో జనగణనతో పాటే కులగణన

- మొదటిసారి బీసీ జనాభా లెక్కల సేకరణ
- పూర్తిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ
- అన్ని స్థానాల్లో బిజెపి స్వతంత్ర పోటీ
- 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదు?
- బనకచర్ల ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు
- కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైటింగ్
- కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 16(వార్త వేదిక సూర్య): దేశంలో జనగణనతో పాటే కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 16 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తవనుంది.ఇది నూతన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నూతన ఒరవడి తెస్తుంది. జనగణన కోసం 34 లక్షల గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్ష మంది సిబ్బంది పనిచేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ పూర్తిగా డిజిటల్ విధానంలో ఉంటుంది. ప్రతి వ్యక్తి వివరాలు భద్రంగా ఉండేలా అనువైన యాప్ రూపకల్పన జరుగుతోంది. స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి, బీసీ జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను, తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించడం కోసం.. పార్టీ చేపట్టిన కార్యక్రమాలు పూర్తిగా విజయవంతమవుతున్నాయి. జూన్ 8-18 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు ప్రజలు స్వాగతం పలుకుతున్నారు.

తెలంగాణలో స్థానిక సంస్థల (పంచాయతీరాజ్, మున్సిపల్) ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలు ఇప్పటికే జరగాల్సి ఉంది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనేది చాలా ఆలస్యం అయింది. కాంగ్రెస్ పార్టీ 42% బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో హామీ ఇచ్చింది.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ముందుగానే ప్రకటించి, పోటీ చేసే అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు సరైన అవగాహనతో ఎన్నికల్లో పాల్గొనేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యస్ఫూర్తికి అనుగుణంగా ఈ ఎన్నికలను నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్రంగా, సంపూర్ణంగా పాల్గొంటుంది.

మిగతా 2లో..

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# తెలంగాణ ప్రయోజనాల కోసం వందసార్లైనా జైలుకు పోతా

(మొదటి పేజీ తరువాయి)



విరుచుకుపడ్డారు. కాళేశ్వరం కమిషన్ ముందు కేసీఆర్, హరీష్ రావు లను కూర్చోబెట్టి, తనను ఏసీబీ విచారణకు పిలిపించి రేవంత్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నాడని విమర్శించారు. తమ మీద అక్రమ కేసులు బనాయించి వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించడం ఆపేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం, అజ్ఞానం అవుతుందన్నారు. ఒక్క కేసు కాదు 1000 కేసులు పెట్టినా ప్రశ్నించడం మానమన్న కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రజల తరుపున నిలదీస్తూనే ఉంటామన్నారు. వేధింపులతో, కేసులతో ఏదో సాధిస్తామన్న భ్రమలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్న కేటీఆర్, తెలంగాణ ఉద్యమంలోనే జైలుకు వెళ్లిన తాము అన్నిటికీ తెగించే రేవంత్ రెడ్డి అరాచకాలపై కొట్లాడుతున్నామన్నారు. దేశంలోని న్యాయస్థానాలు, చట్టాల మీద తమకు అపార గౌరవం ఉందని కేటీఆర్ తెలిపారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ కేసులో విచారణకు రమ్మనడం ఇది మూడోసారి అన్న కేటీఆర్, ఇంకో వంద సార్లు పిలిచినా పోతానని, వంద సార్లు నిజమే చెపుతానని కేటీఆర్ అన్నారు. ఫార్ములా ఈ రేసు వ్యవహారాన్ని శాసనసభ సమావేశాల్లో చర్చిద్దామంటే కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోయిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి కూడా ఏసీబీ కేసు ఎదుర్కుంటున్న నేపథ్యంలో దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షకు రమ్మంటే ఇంతవరకు పిరికిపంద రేవంత్ నుంచి స్పందన రాలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఆ విషయాన్ని పక్కకుపెట్టి లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధమవుతున్నదని కేటీఆర్ చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతున్న కాంగ్రెస్, రేవంత్ కపట నైజాన్ని బీసీలు గమనిస్తున్నారని తెలిపారు.

ఎలక్షన్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు వేస్తున్న విషయాన్ని రైతులు, నెలకు 2500 ఎగ్గొట్టిన మోసాన్ని ఆడబిడ్డలు, 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి తప్పించుకుంటున్న తీరును యువత గమనించి నిలదీస్తున్నారు కాబట్టే డైవర్షన్ కోసం కమీషన్లు, ఎంక్వైరీలని రేవంత్ రెడ్డి హంగామా చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి చెప్పుకోవడానికి, చూపించుకోవడానికి ఒక్క మంచి పని లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దున్నపోతు ఈనింది అనగానే దుడ్డెను కట్టేయమని బిజెపి అంటున్నదని కేటీఆర్ విమర్శించారు. ఈ రెండు పార్టీల అక్రమ సంబంధం, దొంగ నాటకాలు తెలంగాణ ప్రజలకు అర్థమయ్యాయని చెప్పారు.

# రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం

మొదటి పేజీ తరువాయి..

ఇక్కడికి వచ్చాం. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది.

18 నెలల్లోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం ప్రజా



ప్రభుత్వం. ఏ గ్రామంలోనైనా సవాల్ విసురుదాం. గ్రామ సభలు పెడదాం, గ్రామాల్లో చర్చ పెడదాం. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బ్రతికే పరిస్థితి కల్పించాం. చావుల పునాదులపై అధికారంలోకి రావాలని దురాలోచనతో ప్రతిపక్షం ప్రయత్నిస్తుంది. కొంత కాలమైనా సమయం ఇవ్వరా.. ? సరిదిద్దు కొనివ్వరా? భార్యాభర్తలు మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేది. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను కల్పించాం. ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదు. మీ భవిష్యత్ బాగుంటేనే మాకు ఆనందం. ఆ దిశగా మిమ్మల్ని తీర్చిదిద్దడమే మా కర్తవ్యం.

రైతులకు సోలార్ పంపుసెట్లతో ప్రయోజనం, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై కలెక్టర్లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ ను ఈ వేదికగా ఆదేశిస్తున్నా. రైతులు పంట మార్పిడి చేయండి. భూమి రైతుకు ఆత్మగౌరవం. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుంది. రాష్ట్రాన్ని బొందల గడ్డగా మార్చిన వాళ్లు సిగ్గులేకుండా మనల్ని విమర్శిస్తున్నారు.



## 2 ఎకరాల వరకు రైతు భరోసా నిధుల జమ

- 9 రోజులలో రైతు భరోసా పూర్తి చేస్తాము
- మంత్రి తుమ్మల



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వానాకాలం 2025 రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలోకి జమ చేయడం ఆరంభించడం జరిగిందని మంత్రి తుమ్మల తెలియజేశారు. అందుకను గుణంగా ఈ రోజు 2 ఎకరాల వరకు ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని, 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు గాను 2349.83 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారికి వచ్చే 9 రోజులలో రైతు భరోసా నిధులు జమ చేస్తామని మంత్రి అన్నారు.

# వైద్య కళాశాలల పనులపై కార్యాచరణ ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమాచార పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్య మంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ , వైద్యారోగ్య శాఖ డైరెక్టరేట్ డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ వర్సిటీ అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

మా రాష్ట్రానికి ఉన్న అతి పెద్ద ఆస్తి. కానీ.. చాలా మందిలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు ఉండటం లేదు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వం గుర్తించిందని వివరించారు. అందర్నీ కలుపుకొని పోయే ప్రభుత్వం మాది. నైపుణ్యాభివృద్ధిలోనూ పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నాం. వారి సహకారంతోనే స్కిల్ యూనివర్సిటీ లో కోర్సులను రూపకల్పన చేస్తున్నాం. ఇక్కడ శిక్షణ తీసుకున్న యువతలో 80 శాతం మందికి ఉద్యోగాలు లభించాయని వెల్లడించారు. మీలో ఎంతో ప్రతిభ ఉంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మీరు మారాలి. టెక్నాలజీ సాయంతో కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు ప్రయత్నించండి. ఓటమికి నిరుత్సాహం చెందకుండా ప్రయత్నం చేస్తూనే ఉండండి. తప్పకుండా మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని యువతకు సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సందర్శించాలని కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని ఆహ్వానించారు. నైపుణ్యాభివృద్ధికి కేంద్రంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం మార్పులను తిరస్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసిందని ఆయన చెప్పారు. అయితే 2026 జులై 2 వరకు ఈ ఉత్తర్వులు పొడగించాలని ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఇదే అంశంపై తెలంగాణా రాష్ట్రంతో పాటు ఛత్తీస్ ఘడ్ ,ఒడిశా రాష్ట్రాలు వ్యతిరేకత వ్యక్తం చేసినప్పటికీ పనులు కొనసాగడంపై ఆయన తీవ్ర ఆక్షేపణ తెలిపారు. పోలవరం ప్రాజెక్టును భారత ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ ప్రాథమికంగా ఆమోదించిన భాగాలకు మాత్రమే నిధులు రీఎంబర్స్మెంట్ కొనసాగుతుందన్నారు.అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘనకు పాల్పడి, భారీ మార్పుల చేపట్టిందని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ప్రాజెక్టు విస్తరణ పై 2022 సెప్టెంబర్ 6 న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రాజెక్టు విస్తరణ పై, సాంకేతిక నివేదికలు అవసరం అవుతాయని పేర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఆ లేఖలో ప్రస్తావించారు. పైగా పర్యావరణ అనుమతులు అవసరం ఉందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ లేఖలో ఉటంకించారు. ఇటువంటి సమస్యల పరిష్కారానికి కేంద్ర జలశక్తి మంత్రితో పాటు యం.ఓ.ఇ. ఎఫ్./సి.సి అన్ని పక్షాలతో సమావేశం కావాలని సూచించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం మొదట ఆమోదించిన ప్రమాణాల ఉల్లంఘనకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని ఆయన ఆరోపించారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉల్లంఘనలకు పాల్పడడమే కాకుండా, కుడి కాలువ హెడ్ స్లూయిస్ నుండి 20 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం నుండి, 40 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యానికి పెంచుతూ డిజైన్ లో మార్పులు చేసిందన్నారు. వాస్తవానికి రెండు టన్నేళ్ళు కూడా 20 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం తో నిర్మాణంలో ఉన్నాయని ఆయన వివరించారు. పైగా హెడ్ వర్క్సు అవసరమైన మౌళిక సదుపాయాలు ఇప్పటికే నిర్మించ బడ్డాయన్నారు. పి.ఐ.పి.ఆర్.యం.సి.ని 11,654 క్యూసెక్కులకు డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ లో ఆమోదించినప్పటికి 17,560 క్యూసెక్కుల సామర్థ్యం తో నిర్మాణం జరుగు తుందన్నారు. అంతే గాకుండా పోలవరం ఎడమ కెనాల్ ను కూడా అంతే సామర్థ్యంతో నిర్మిస్తున్నారన్నారు. ఆమోదం పొందిన సామర్థ్యం కేవలము 8,123 క్యూసెక్కులేనని, అందుకు భిన్నంగా ప్రాజెక్టు డిజైన్ మార్చి ఎటువంటి అనుమతులు లేకుండానే పనులు కొనసా గుతున్నాయన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ(ఇ. ఏ.సి) పరిగణనలోకి తీసుకోరాదని ఆయన డిమాండ్ చేశారు. పైవిష యాలను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, ఇటువంటి ప్రతిపాదనలను ఇ. ఏ.సి సమావేశంలో తిరస్కరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ లేఖలో కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ను డిమాండ్ చేశారు.

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు..?

(మొదటి పేజీ తరువాయి)

ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

# 15 ఏళ్ల తర్వాత జన గణన

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్టాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది.

# తలదించుకునే పని చేయలేదు.. తెలంగాణ ప్రతిష్ట పెంచాను

(మొదటి పేజీ తరువాయి)

విధానపర నిర్ణయం తీసుకుందని అందులో భాగంగానే, నిర్వహణ సంస్థ బ్యాంకు ఖాతాకు డబ్బులు పంపించిన విషయాన్ని ఏసీబీ అధికారులకు వివరించానని తెలిపారు.

ఇందులో అవినీతి ఎక్కడ ఉందని తాను అధికారులను ప్రశ్నిస్తే, వారి దగ్గరి నుంచి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. అసలు కరప్షనే జరగని ఓ తుపేల్ కేసులో ఏసీబీని ఇన్వాల్వ్ చేయడాన్ని తన 26 సంవత్సరాల కెరీర్ లో చూడనే లేదని మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. చిట్టినాయుడు రాసిచ్చిన పనికిమాలిన ప్రశ్నలనే పొద్దుటి నుంచి అటుతిప్పి ఇటు తిప్పి ఏసీబీ అధికారులు అడిగారని చెప్పారు.

ఒకవేళ ప్రభుత్వ పెద్దల నుంచి అరెస్ట్ చెయ్యాలని ఒత్తిడి ఉంటే బేషుగ్గా చేసుకోవచ్చని అధికారులకు చెప్పానన్న కేటీఆర్, అవసరమైతే తెలంగాణ కోసం మరోసారి జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమన్నారు. రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడేవారు ఎవరూ బీఆర్ఎస్ లో లేరన్నారు కేటీఆర్. 50 లక్షల డబ్బుల బ్యాగుతో లుచ్చా పని చేసి అడ్డంగా దొరికి నెల రోజులు జైల్లో ఉన్న రేవంత్ రెడ్డి, తమను కూడా ఏదో ఒక కేసులో ఇరికించి జైలుకు పంపాలన్న శాడిస్ట్ ఆలోచనతో ఉన్నాడని కేటీఆర్ తెలిపారు. అందులో భాగంగానే తెలంగాణ సాధించిన కేసీఆర్ ను, మాజీ మంత్రి హరీశ్ రావును కాళేశ్వరం కమిషన్ ముందుకు, తనను ఏసీబీ విచారణకు పిలుస్తున్నాడని చెప్పారు.

అయితే ఇవన్నీ లొట్టపీసు కేసులు రేవంత్ రెడ్డి ఓ లొట్ట పీస్ ముఖ్యమంత్రి అన్న కేటీఆర్, కాంగ్రెస్ నేతలకు పరిపాలన చేతకాదు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేదని విమర్శించారు. దద్దమ్మ రాజకీయాలతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.

అక్రమ కేసుల్లో తమకు నోటీసులు రావడం పాత చింతకాయ పచ్చడిలా మారిందన్న కేటీఆర్, బీఆర్ఎస్ కేడర్ వీటిని పట్టించుకోవా ల్సిన అవసరం లేదన్నారు. పెడితే ఒక 15 రోజులు తనను జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందడం తప్ప ఇంకేం చేయలేడన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యుండి జై తెలంగాణ అనకపోతే, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజు కించపరిస్తే, తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రం అని అంటే,ఢిల్లీకి పోతే అపాయింట్మెంట్ ఇస్తలేరు దొంగను చూసినట్టు చూస్తున్నారంటే బరాబర్ రేవంత్ రెడ్డిని హౌలా అనే అంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

2019 జూన్ 21 నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ఆరు సంవత్సరాలు అవు తున్న సందర్భంగా కాళేశ్వరం గొప్పదనాన్ని ప్రజలకు తెలియచేయడానికి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిగీసి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఫుట్బాల్ ఆడి చిత్తుచిత్తుగా ఓడించడం మీద బీఆర్ఎస్ నాయకులు దృష్టి పెట్టాలన్నారు కేటీఆర్. పొద్దుటి నుంచి ఓపికగా తనకోసం ఎదురు చూసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

# దేశంలో జనగణనతో పాటే కులగణన

(మొదటి పేజీ తరువాయి)

అన్ని స్థానాల్లో కూడా స్వతంత్రంగా పోటీ చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నూతన యువతను ప్రోత్సహిస్తాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో వెయ్యి మంది యువత ముందుకు రావాలని ప్రకటించారు. ఆ రకంగా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతను ప్రోత్సహించే విధంగా, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీచేస్తుంది. ఆ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రకటించిన తర్వాత.. దానిపై బిజెపి పోలింగ్ బూత్ కమిటీల నుంచి మొదలు స్టేట్ పార్టీ వరకు అన్ని రకాల నిర్ణయం తీసుకుంటుంది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే దాటిపోయింది. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే దాటిపోయింది. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితి లేదు. వీధిలైట్లు, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ పర్యవేక్షణ లేదు.

గత పదేళ్లుగా నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు 15వ ఫైనాన్స్ ఆధారంగా నిధులు ఇస్తోంది. మన్రేగా నిధులు కూడా కేంద్రమే ఇస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి గత బీఆర్ఎస్ పాలనలో, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఖర్చు పెట్టలేదు. పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచుల లేమి కారణంగా ఈరోజు పాలన మరింతగా అటకెక్కింది. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా గ్రామపంచాయితీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనంతో ఎన్నికలను వాయిదా వేయడం సరి కాదు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిబింబంగా ఉంటాయి.కానీ, మన రాష్ట్రంలో ప్రతిసారి ఒక తతంగంలా స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీజేపీ తరఫున రాష్ట్ర హైకో ర్టుకు కూడా వెళ్లాం. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రజావ్యతిరేక చర్యలపై సీబీఐ విచారణ జరపాలని సుద్దపూసలా మాట్లాడుతూ ఉత్తరం రాసింది. మరి ఇప్పుడు ఆ మాటలు ఎటు పోయాయి? ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదు?గతంలో ప్రభుత్వం హైకోర్టుకు సూచించినట్లు న్యాయవాదుల ఫోన్లు, అనేక మంది వ్యాపారస్తులు, సినిమా నటులు, ఇతర ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. చివరకు నాతో పాటు బీజేపీ ఆఫీసులో పనిచేసే సిబ్బంది, బీజేపీ నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో పేర్కొనడం జరిగింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర విచారణ జరిగేలా, దోషులకు శిక్షపడేలా సీబీఐ దర్యాప్తునకు రాష్ట్ర న్యాయస్థానం ఆదేశించాలని కోరుతూ బీజేపీ తరఫున పిటిషన్ వేశాం. అందుకు అనుగుణంగా హైకోర్టు తీర్పు వస్తుందని ఆశిస్తున్నాం. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. పీఎఫ్ఆర్ (ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్) ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉంది. బనకచర్లపై తెలంగాణ నుంచి లేవనెత్తిన అంశంపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఒక నివేదిక కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు ఇచ్చింది. జల ఒప్పందాలపై విధానాలు, నిబంధనలు, నదులపై ఉన్న గైడ్‌లైన్లు, అనేక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుంది. సెంట్రల్ వాటర్ కమిషన్ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుంది. ఇంతవరకు ఎవరికీ అన్యాయం జరగలేదు. జరిగే అవకాశం లేదు. తెలంగాణ రాష్ట్రం తరఫున రాష్ట్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించాలి. కొంతమంది దుందుడుకు విధానంతో కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారు అంటూ విమర్శలు చేయడం సరికాదు. బీజేపీపై విమర్శలు చేయడం సమంజసం కాదు. రెండు రాష్ట్రాలు %-% నీటి పంపకాలు, వరద జలాల విషయంలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు తప్పకుండా ఆ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి పరిష్కారం చేయడం జరుగుతుంది.

ఇప్పటివరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎటువంటి సమాచార మార్పిడి జరగలేదు. ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే విషయంలో, రాష్ట్రానికి న్యాయం జరగేలా చర్యలు తీసుకునేలా కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇంతకుముందు డిమాండ్ చేశాను.

కావున ఈ విషయంలో ఉత్తరం రాయడంతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ద్వారా ఏపీ ముఖ్యమంత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి పిలిచి మాట్లాడేలా ఇనిషియేటివ్ తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించుకోవాలి. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ %-% "రెండు తెలుగు రాష్ట్రాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. భేషజాలు లేవు. బేసిన్ల గొడవ లేదు. అపోహలు లేవు. వివాదాలు అక్కర్లేదు. వివాదాలే కావాలంటే మరో తరానికి కూడా మనం నీళ్లు ఇవ్వలేము" అన్నారు.




తెలంగాణ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా ఆలోచించరు. ప్రజలు నమ్మి మాకు ఓటేశారు. వారికి మేలు చేయడమే మా బాధ్యత. రెండు రాష్ట్రాలు కలిసి నడిచినప్పుడే ప్రగతి సాధ్య మవుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి అనేక విషయాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. పూర్తి అవగాహనతో, పరిస్థితిని సంపూర్ణంగా అర్థం చేసుకుంటూ, రెండు రాష్ట్రాల ప్రజలే మనవారన్న భావనతో ముందుకు సాగాలని కేసీఆర్ అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ముఖ్యమంత్రులు కలిసి పాల్గొనడం మంచి సంకేతాన్ని ఇచ్చిందని అప్పట్లో కేసీఆర్ చెప్పారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగాలి. గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి మూడు టీఎంసీల నీరు తన్నుకుపోతున్న సమయంలో కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉండిపోయి స్పందించలేదు.కానీ ప్రతీదానికీ బీజేపీని విమర్శించడం కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీలకు అలవాటుగా మారింది. ప్రజలకు న్యాయం చేయకుండా, చేతులు దులుపుకునేలా, అవతలి వారిపై రాళ్లు వేస్తూ బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం ఈ రెండు పార్టీలూ చేస్తున్నాయి. ఇప్పటికైనా అందరం కలిసి, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విషయంలో గత మార్గదర్శకాలను అనుసరించాలి.

కాళేశ్వరం విషయంలో అప్పుడు, ఇప్పుడూ బీజేపీ ఒకే మాట చెబుతోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో దోపిడీ జరిగింది. ఆర్థికంగా, సాంకేతికంగా ఈ ప్రాజెక్టు సాధ్యసాధ్యాల పరంగా అనేక అనుమానాలు ఉన్నాయని తెలంగాణ ఇరిగేషన్ రంగానికి చెందిన నిపుణులే అప్పుడే చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీకి పగుళ్లు రావడంతో ఆ అనుమానాలు వాస్తవమేనని నిరూపితమైంది.

బీజేపీ స్టాండ్ ఎప్పటిలానే స్పష్టంగా ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తు కోరాం. ఇప్పుడు కూడా అదే డిమాండ్ చేస్తున్నాం. గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వారి స్టాండ్ ను మార్చుకుంది.

నక్సలైట్ల హింస ద్వారా, రక్తపాతం ద్వారా, తుపాకీ గొట్టం ద్వారా సమాజంలో మార్పు రాదు. గతంలో అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, పోలీస్ అధికారులు, నక్సలైట్లు కాల్పులు, ఎన్‌కౌంటర్లలో చనిపోయారు.

ఇప్పటికైనా నక్సలైట్లు ఆయుధాలు వదిలి ముందుకు రావాలి. నక్సలైట్లు ఆయుధాలు వదిలి ముందుకు వస్తే, అందరూ స్వాగతం పలుకుతారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అనేక పోరాటాలు చేయవచ్చు. 'ఎలిమినేషన్' అనే పేరుతో హింసను కొనసాగించడమంటే అది సమంజసం కాదు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలు బిజెపి ఆఫీసులో తయారు చేస్తున్నారనే బీఆర్ఎస్ విమర్శలు వాస్తవ విరుద్ధమైనవి. రానున్న రోజుల్లో బిజెపి ని అడ్డుకోవాలని, తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావొద్దని కాంగ్రెస్ హైకమాండ్-కేసీఆర్ కుటుంబం కలిసి చేసుకున్న ఒప్పందం ప్రకారమే బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైటింగ్ చేస్తున్నాయి. "నువ్వు కొట్టినట్లు చెయ్, నేను ఏడ్చినట్లు చేస్తా" అన్నట్లు వ్యవహరిస్తున్నాయి.ఈ రెండు పార్టీల నిజ స్వరూపాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు. అందుకే గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారు. మెడికల్ కాలేజీలకు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం గత ముఖ్యమంత్రికి ప్రొఫార్మా పంపింది. అయితే ప్రొఫార్మా నింపకుండా దరఖాస్తు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం వచ్చిన దరఖాస్తులను ప్రాసెస్ చేసి ఆయా రాష్ట్రాలకు మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో దరఖాస్తు చేయలేదు. ఇప్పుడేమో మెడికల్ కాలేజీలు తెలంగాణకు ఇవ్వలేదంటూ విమర్శిస్తున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీలలో, ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదు. కనీస వసతులు లేకుండా వైద్య విద్యార్థులకు విద్య ఎలా అందుబాటులోకి వస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రుల్లో కనీసం కొత్త కుర్చీలు, బెంచీలు కూడా కల్పించలేదు. సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిని అనేక సంవత్సరాలుగా పర్యవేక్షణ చేస్తున్నం. ఇటీవలే ఈ హాస్పిటల్ కు 'బెస్ట్ హాస్పిటల్' అవార్డు వచ్చింది. ఈఎస్ఐ ఆసుపత్రులకు ఇప్పుడు గాంధీ ఆసుపత్రికన్నా ఎక్కువగా ఓపీ పేషెంట్లు వస్తున్నారు. అద్భుతమైన సౌకర్యాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.

వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## సైబర్ నేరగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**పెద్ద శంకరంపేట, 16 జూన్ (వార్త వేదిక సూర్య):** మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ శ్రీనివాసరావు సోమవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఎస్పీ.రోడ్ యాక్సిడెంట్లు నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మోటార్ వెహికల్ యాక్ట్ ఉల్లంఘనలను ప్రతిరోజు నమోదు చేయాలని చెప్పారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే దొంగతనాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని సూచించారు. పోలీస్ స్టేషన్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సిఐ రేణుకా రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి. సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, 16 జూన్ (వార్త వేదిక సూర్య):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్య శాఖ, క్రీడలు మరియు యువజన సేవల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారిని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి ముదిరాజ్ గారికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "మంత్రిగా శ్రీహరి ముదిరాజ్ బాధ్యతలు స్వీకరించటం పట్ల మేమందరం గర్విస్తున్నాం. రాష్ట్రంలోని పశుసంవర్ధక మరియు మత్స్య రంగాలను అభివృద్ధి



పథంలోకి తీసుకెళ్లగల సామర్థ్యం ఉన్న నాయకుడు ఆయన. క్రీడలు మరియు యువజన సేవల విభాగాలలో కూడా ఆయన విజ్ఞానం, అనుభవం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్పకాలనీలో డ్రైనేజీ, రోడ్ల సమస్యల గురించి పర్యటించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్‌బి నగర్, జూన్ 16(వార్త వేదిక సూర్య):** నాగోల్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ లో సోమవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యల గురించి సుధీర్ రెడ్డికి వివరించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పై నుండి వచ్చే వరదనీటి సమస్యల కోసం ఈ కాలనీ గుండా బాక్స్ డ్రైన్స్ వేయడం జరిగింది. బాక్స్ డ్రైన్స్ నిర్మాణం వల్ల కాలనీ మునిగిపోయే ప్రమాదం నుంచి తప్పించబడింది. దీనికి అనుగుణంగా బండ్లగూడా చెరువు తూములను



ఎర్పాటు చేయడం వల్ల మీద నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నాలాల ద్వారా మూసికి పంపడం జరుగుతుంది. కానీ ఇక్కడ డ్రైనేజీ సమస్యలు ఏర్పడడం జరిగింది. కావున రెండు, మూడు రోజుల్లో అధికారులను తీసుకొచ్చి సరిఅగు ఎత్తుపల్లాలు చూసుకొని నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. అలాగే ఇట్టి డ్రైన్స్ పనులు పూర్తి అయ్యాక నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, సతీష్, నర్సింహాచారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**బీసీలను గందరగోళానికి గురి చేయవద్దు : లింగంగౌడ్**

**సికింద్రాబాద్, 16 జూన్ (వార్త వేదిక సూర్య):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.బీసీల రిజర్వేషన్ల అంశం తేలకుండా స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటనను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించి బీసీలను గందరగోళానికి గురి చేయవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాలని అప్పటిదాకా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించొద్దని అన్నారు.



# సమస్యలపై వెంటనే స్పందించాలి: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**తన వద్దకు వచ్చే ప్రతి ఫైల్ కు పూర్తి వివరాలు జత చేయాలి**
**త్వరలో శాఖల వారిగా సమీక్ష**
**ఏవైనా సమస్యలు తలెత్తుతే వెంటనే సమాచారం ఇవ్వాలి**
**ఫోన్‌లో ఎప్పుడు అందుబాటులో ఉంటాను**
**శాఖల వారి సమీక్షకు అధికారులు పూర్తి తాజా సమాచారంతో నివేదికల సిద్ధం చేయాలి**

**సంగారెడ్డి, 16 జూన్ (వార్త వేదిక సూర్య):** వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించి జిల్లాలో కలిస్తే సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరంమొట్టమొదటిసారిగా జిల్లా అధికారులతో




కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి తన వద్దకు పంపి ఫైల్స్ కు పూర్తి సమాచారంను జత చేసి ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న ఫైల్స్ ను పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలో తలెత్తి సమస్యలకు గురించి ఆయా శాఖల అధికారులు వెంటనే తనకు నేరుగా సమాచారం ఫోన్ ద్వారాగాని వాట్సాప్ కాల్ ద్వారాగాని ఇవ్వాలన్నారు.ఆయా శాఖలలో పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని ఈ కలెక్టర్ సూచించారు. త్వరలో వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షకు అధికారులు పూర్తి సమాచారంతో నివేదికలు తయారు చేయాలని సూచించారు. నివేదికలలో తాజా సమాచారం కూడా అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు జిల్లాలో పర్యటనలకు వెళ్ళినప్పుడు ఆయా ప్రాంతాలకు సంబంధించిన పూర్తి సమాచారం వెంట అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులు స్పందించాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఫైలు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పద్మజరాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధాత్రి కాలనీలో సీనియర్ సిటిజన్స్ సంఘ సర్వసభ్య సమావేశం

**మైలర్‌దేవ్‌పల్లి, 16 జూన్ (వార్త వేదిక సూర్య):** బండ్లగూడా జాగీర్ నగరపాలక సంస్థ పరిధిలోని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల 18వ వార్డులోని ధాత్రి కాలనీలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి సంఘానికి చెందిన పలువురు సీనియర్ పౌరులు హాజరయ్యారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సంఘ కార్యవర్గం వివరాలు: అధ్యక్షుడు మారుబోయిన శివరామిరెడ్డి, సహాధ్యక్షుడు కొండ ఆనందరెడ్డి, ఉపాధ్యక్షులు నేమనంది రామలింగం, డా.ఉమ్మెంతల మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొంపెల్ల కామేశ్వరరావు, సహ



కార్యదర్శి లింగంపల్లి మల్లయ్య, కోశాధికారి మాతలి బెంజమిన్, సాంస్కృతిక కార్యదర్శులు సి. నరసింహ నారాయణాచార్యులు, కె. ప్రతాపరావు, ప్రజా సంబంధాల కార్యదర్శి తేరాల శంకర్ కార్యవర్గ సభ్యులుగా గోవర్ధన్ సింగ్, కాపు కృష్ణమూర్తి, కుందూరు జగన్నాథస్వామి, కిరుసేరి విజయకుమార్, కారింగుల చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ...వృద్ధుల సంక్షేమం కోసం నిరంతరం సేవలు అందించేందుకు కృషి చేస్తామని, సంఘం ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. సమావేశం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

# మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

**- నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, 16 జూన్ (వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు, "వికసిత్ భారత్ అమృత కాలం - సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం" నినాదంతో, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీలలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన పార్టీ నాయకులతో కలిసి పలు పాఠశాల ప్రాంగణాల్లో, బస్తీ రోడ్ల ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత 11 సంవత్సరాలుగా భారత దేశం అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని అన్నారు. ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం ప్రధాని



నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఎదిగిందని ఆయన చెప్పారు. 11 సంవత్సరాలలో దేశం అన్ని రంగాలలో దూసుకుపోతోందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తున్నామని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడికే జనార్దన్, జోగి రవి, రావుల భాస్కర్, బి నరసింహ, సంతు గౌడ్, మహేందర్ రెడ్డి,



మురళీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, కిరణ్ శంకర్, మజార్, సిహెచ్. ప్రభుదాస్, రమేష్, రాజు స్వామి, పాప్పట్, వెంకట్ రెడ్డి, రామ రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్ మైలార్‌దేవ్‌పల్లి లక్ష్యం

**వర్షాకాలానికి సిద్ధమవుతున్న మైలార్ దేవ్‌పల్లి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభం**
**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, 16 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం, వర్షాకాలం సమీపిస్తున్నందున పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ముందస్తు చర్యల ఆవశ్యకతను తెలియ చేశారు. మాన్సూన్ స్పెషల్ డ్రైవ్‌కు సంబంధించి జిహెచ్‌ఎంసి సిబ్బందికి సమగ్ర సూచనలు, సలహాలు



ఇచ్చారు. డివిజన్ పరిధిలోని రోడ్లన్నీ వ్యర్థ పదార్థాలు, మట్టి కుప్పలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జి హెచ్ ఎం సి సిబ్బందికి, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా మురుగునీరు రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని కాలనీలు 'క్లీన్ అండ్ గ్రీన్' గా ఉండేలా చర్యలు తీసుకుని, మైలార్ దేవ్ పల్లిని ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ ఎం సి అధికారులు ఏహెచ్‌ఎంఓ రజనీకాంత్, నరసింహారెడ్డి, శేఖర్, డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ మాజీ అధ్యక్షులు ఆడికే జనార్దన్, జోగి రవి, రావుల భాస్కర్, బి. నరసింహ, సంతు గౌడ్, మహేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, కిరణ్ శంకర్ మజార్, సి.హెచ్. ప్రభుదాస్, రమేష్, రాజు స్వామి, పాపట్, వెంకట్ రెడ్డి, రామ రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి కోసమే రైతు నేస్తం

**వలిగొండ, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** రైతుల అభివృద్ధి కోసమే రూపొందించిన కార్యక్రమమే రైతు నేస్తమని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని వెల్వర్తి, ప్రొద్దటూర్ రైతు వేదికలల్లో పంటల దిగుబడిలో చేపట్టవలసిన యాజనమాన్య పద్ధతులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలతో నూతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడులతో ఆర్థికఅభ్యున్నతిని పొందడానికి ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూక్య భీమానాయక్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి, తహశీల్దార్



దశరథ, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఏఈవోలు సాయి, భగీరథ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**గట్టుప్పల, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నియోజకవర్గం ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ సోమవారం ఎమ్మార్పీఎస్ సమావేశంలో తెలిపారు. వారు మాట్లాడుతూ మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగగారి నాయకత్వంలో 30 సంవత్సరాలుగా సుదీర్ఘమైన ఉద్యమం నడిపించడన్నారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మందకృష్ణ మాది గారు అనేక ఒడదుడుకలను ఎదుర్కొని అనేక పాదయాత్రలు,సైకిల్ యాత్రలు,రథ యాత్రలు చేసి మాదిగల అంతిమ లక్ష్యం ఎస్సి ఏబిసిడిల వర్గీకరణను స్వప్నాన్ని ముద్దాడడం జరిగిందన్నారు.

గుండె పథకాన.జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,అదే రోజు మహనీయుడు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా ప్రతి గ్రామంలో మాదిగలు నిర్వహించాలని మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి లు నల్లగంటి రమేష్ మాదిగ, బరిగల గంగయ్య మాదిగ,ఖమ్మం రాజశేఖర్ మాదిగ మండల కో కన్వీనర్, వడ్డేపల్లి సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు ఆకారం ఏసు మాదిగ చండూరు మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కేఎచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ హరిదీప్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూరు (ఎం), జూన్ 16(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పిట్టల వెంకటేష్ గతవారం క్రితం కూనూరు దగ్గర బైక్ యాక్సిడెంట్ జరిగింది.

కాలు విరిగిపోవడంతో హైదరాబాదులోని కాకతీయ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు ఇట్టి విషయాన్ని తెలుసుకుని కేఎచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ హరిదీప్ రెడ్డి అతన్ని హాస్పిటల్లో పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మత్స్యగిరి కందుల సంతోష్ మారుపాక ఐలయ్య ఉప్పల నాగరాజు పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వాసుపత్రి పరిశీలన

**రామన్నపేట, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం పరిసర ప్రాంతాల్లో వేలాది మందికి 50 ఏండ్ల నుండి వైద్య సౌకర్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రభుత్వ యంత్రాంగం, వైద్యాధికారుల నిర్లక్ష్య వైఖరి సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలోస్థానిక మండల నాయకత్వంతో కలిసి సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలన చేసి సర్వే నిర్వహించి, రోగులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం కట్టిన భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులూడిపోతూ ప్రమాదకరంగా మారి పెచ్చులు రోగుల మీద పడుతున్నాయి.

ఆసుపత్రి పరిసరాల చుట్టూ కాలుష్యం, మురికి నీరు పేరుకుపోయి రోగులు మరింత రోగాల బారిన పడుతున్న పరిస్థితి నెలకొన్నది. 22 మంది డాక్టర్లు ఉండాల్సిన హాస్పిటల్లో కేవలం నలుగురు రెగ్యులర్ డాక్టర్లు మాత్రమే ఉండడంతో రోజుకు 400 మంది పేదలు వైద్యం అందక అనేక అవస్థలు పడుతూ దూరప్రాంతాలకు వెళ్లి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. కనీసం మంచినీటి సౌకర్యం లేక మెరుగైన శాస్త్ర సాంకేతిక వైద్య పరికరాల





సౌకర్యం లేక చిన్న రోగం వచ్చిన ప్రైవేటు ఆసుపత్రికి పోయే పరిస్థితి నెలకొన్నది. గత కాలంలో రోజుకు 10 ప్రసవాలు అయ్యే పరిస్థితి నుండి నేడు నెలకు 10 ప్రసవాలు మాత్రమే అయ్యే పరిస్థితి దాపురించిందని దీనికి ప్రభుత్వం యంత్రాంగం, వైద్యాధికారులే బాధ్యత వహించాలని వెంటనే జిల్లా కలెక్టర్ సందర్శించి వంద పడకల హాస్పిటల్ నూతన భవనానికి నిధులు మంజూరు కోసం కృషి చేయాలని వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలుగూరి అంజయ్య, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శాఖా కార్యదర్శులు పులిబిక్షం,కూనూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ, పండుగ రాజమల్లు, పొట్లచెరువు నాగయ్య, తుర్కపల్లి నరేష్, గట్టు జ్యోతిబసు, గుణగంటి మల్లేశం, గట్టు గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో గూడులేని నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్న వారికి సొంతింటి కల నేరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయగా సోమవారంనాడు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులో ఊర బయ్యన్న ఇంటి ఆవరణంలో తో పాటు 2,6,8,11 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే ముగ్గులు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ గత పదేళ్ల బి.ఆర్. ఎస్. పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్కరికి ఇండ్లు రాలేదని, నేడు ప్రజా పాలనలో అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు అందించడం కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమైందన్నారు. ధనిక రాష్ట్రం అంటూ గత పదేళ్ల పాలన లో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దివాళి తీశారన్నారు. మొదటి దశలో ఇల్లు రాలేదని ఏ ఒక్కరు బాధపడొద్దని, అర్హులైన నిరుపేదలందరికి దశలవారీగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండ గోని రామచంద్రు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి ఆవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కూరెళ్ళ శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్, స్థానిక నాయకులు నర్సింహ్మా, దుర్గయ్య, సాంబయ్య, లతో పాటు మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, ఎంఈఓ తీపి రెడ్డి గోపాల్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరస్వామి మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు కేటాయించాలి..

**- సిపిఎం జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలం**

**గట్టుప్పల, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలైన అర్హులకే కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుపల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు ఇవ్వకుండా, అనర్హులను ఎంపిక చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిరుపేదలైన కొంతమందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తూ, కాంగ్రెస్ నాయకుల వారి కార్యకర్తలకే ఇండ్లు కేటాయించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వితంతువులకు,



వికలాంగులకు, ఒంటరి మహిళలకు, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిబంధన ఉన్న గ్రామాల్లో ఏ ఒక్కరి కూడా ఇండ్లు కేటాయించలేదని ఆయన అన్నారు. గతంలో రైతు భరోసా పెండింగ్లో ఉన్నటువంటి వారికి, 2025 ఖరీఫ్ సీజన్ రైతు భరోసా రైతు ఖాతాలోని జమ చేయాలని ఆయన అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతాంగానికి రుణమాఫీ చేసి తిరిగి పంటలు ఇవ్వాలని ఆయన అన్నారూ . రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, , ఖమ్మం రాములు,అచ్చిన శ్రీనివాస్, ఎండి రబ్బాని, పెద్దగాని నరసింహ, రావుల నరసింహ, తెలుసూరి సైదులు,ముసుకు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలి

**మోత్కూరు, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని జిల్లా న్యాయ సేవాధికార మండల లీగల్ వాలంటర్ కురిమేటి యాదయ్య అన్నారు సోమవారం నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రామన్నపేట ఎం ఎం. ఎల్ . ఎస్.సి. ఆధ్వర్యంలో మోత్కూరు మండలం దాచారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని పని వద్దుబి బడి ముద్దు అనే నినాదంతో పాటు బాల్య వివాహాలను నిర్మించాలని , ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అంటూ నినాదాలతో వీధులలో ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ నేటితరంలో కొన్నిచోట్ల బాల్యవాహాలు జరగడం దురదృష్టకరమని, వాటిని అరికట్టవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

విద్యార్థి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో ఫీజు భారంతో దోపిడీ చేస్తున్నారని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలు చదివించి నాణ్యమైన విద్యను పొందవచ్చని అందుకు ఇటీవల ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలే నిదర్శనం అన్నారు. పిల్లల్ని పనిలో పెట్టుకోకుండా ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు పని చేయించకుండా పాఠశాలలో చదివించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు



వీరయ్య, ఆనంద్, నాగరాజు, సైదులు, శ్రీను, నర్మద, సిఆర్ పి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సామేల్..

**మోత్కూరు, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు, సాగు దిగుబడి తదితర వాటికి సంబంధించి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి సోమవారం రైతులతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడారు.

ఈ కార్యక్రమాన్ని మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో రైతు వేదిక కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయగా స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. నీటిపారుదల విద్యుత్, వ్యవసాయం వంటి విభాగాలలో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే జరిగిందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వాణిజ్య పంటలు పండించాలని




రైతులకు సూచించారు. దేశంలో ఎక్కడ్ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. రైతుల పండించిన అన్ని రకాల పంటలకు 500 బోనస్ చెల్లించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. గత పదేళ్లలో కెసిఆర్ కుటుంబం తెలంగాణను దోపిడి రాజ్యాంగ పరిపాలిం చిందన్నారు. ఈ కార్యక్రమం ముందు ఎమ్మెల్యే ఎడ్లబండితో రైతు వేదిక వద్దకు చేరుకోగా స్థానికులు ఎమ్మెల్యేను సాధారణంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏ డి. ఏ. పద్మావతి, తహశీల్దార్ పి. జ్యోతి, ప్రత్యేక అధికారి బి యాదయ్య, ఏ.వో. కీర్తి ఏ ఈ ఓ లు అశోక్ , అంబటివేణు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ సమీర్,,పోచం జగన్, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఏ.పీ.ఐ.డీ.సీ , మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి , అవిశెట్టి ఆవిలిమల్లు మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, రైతులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## వాయిదా పడ్డ వేలం పాటలు

**వలిగొండ జూన్ 16 (వార్తావేదిక సూర్య):** మండల పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు నిర్వహించనున్న వివిధ సామాగ్రి అమ్ముకొనుటకు వ్యాపార లావాదేవీలకు టెండర్ కం వేలం పాటలు అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డాయని, తిరిగి ఈ నెల 18 న నిర్వచనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి నిరుపేద ఇంటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

**వలిగొండ, జూన్ 16 (వార్తా వేదిక సూర్య):** ప్రతి నిరుపేద ఇంటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మండల పరిధిలోని గోపరాజు పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు రుద్రపల్లి అలివేల ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి అనంతరం



ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకూర మల్లేశం, కీసర్ల మహేందర్ రెడ్డి, చిల్లర స్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి నవనీత, కారోబార్ వనం జనార్ధన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగులో భూ భారతి రెవిన్యూ సదస్సు..

**మోత్కూరు: జూన్ 16 (వార్త వేదిక సూర్య):** రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహశీల్దార్ పి.జ్యోతి అన్నారు. సోమవారం నాడు మండలంలోని పాలడుగు గ్రామంలో




భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ శీల్దార్ ఎం. ఉపేందర్, ఆర్.ఐ.శ్రీనివాస్ , రెవెన్యూ సిబ్బంది మాదాసు నర్సింహ్మా, బుంగ చరణ్ రాజ్, స్వామి, నర్సింహ్మా తదితరులు పాల్గోన్నారు.

## కొండాపురంలో చోరీ 3 తులాల బంగారం 15 తులాల వెండి అపహరణ

**మోత్కూరు, జూన్ 16(వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండాపురం గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు మన్నె బుచ్చి రాములు వివరాల ప్రకారం.. తమ కుటుంబ సభ్యులతో ఈనెల 13 న ఊరికి వెళ్ళామని, తిరిగి 14న ( శనివారం ) రాత్రి తన ఇంటికి చేరుకున్నామని పేర్కొన్నారు. తాము ఇంటికి తాళాలు వేసి వెళ్లినట్లు చెప్పారు తాళాలు వేసి వెళ్ళమని తిరిగి వచ్చే సరికి అలాగే ఉన్నాయన్నారు. తాము వృద్ధ దంపతులమని ఆదివారం ఉదయం తాము క్షుణ్ణంగా వెళ్లి చూడగా ఇల్లు చిందర వందరంగా ఉండటంతో పాటు బీరువాలో దాచిన మూడు తులాల బంగారం 15 తులాల వెండి దొంగలు ఎత్తుకెళ్లారని తెలిపారు. చోరీ జరిగిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్సై. నోయల్ రాజు సోమవారం విలేకరులకు తెలిపారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 16/06/2025,** సోమ వారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ:** 42,62,938/-

**శ్రీ స్వామి వారికి 1540 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 77,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 97,650/- |
| కైంకర్యములు | - | 300/- |
| సుప్రభాతం. | - | 6,400/- |
| బ్రేక్ దర్శనం. | - | 85,500 /- |
| వ్రతాలు | - | 1,04,800/- |
| వాహన పూజలు | - | 6,600/- |
| VIP దర్శనం | - | 2,10,000/- |
| ప్రచారశాఖ | - | 12,350/- |
| పాతగుట్ట | - | 28,120/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,30,000/- |
| యాదఋషి నిలయం | - | 96,856 /- |
| సువర్ణ పుష్పార్చన | - | 41,832/- |
| శివాలయం | - | 9,900/- |
| శాశ్వత పూజలు | - | 30,000/- |
| పుష్కరిణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 12,05,840/- |
| లాకర్స్ | - | 260/- |
| అన్నదానం | - | 10,199/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 19,66,642/- |
| ఇతరములు | - | Nill |






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## మండల మహాసభను జయప్రదం చేయాలి

**వలిగొండ, జూన్ 16(వార్తా వేదిక సూర్య):**
ఈ నెల 29 న మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో నిర్వహించనున్న 14 వ సిపిఐ మండల మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి మహాసభ కరపత్రం ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి మహాసభ నిర్వహించడం జరుగు తుందని, 1925 లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో స్థాపించుకున్న పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేపట్టామని అన్నారు. ఈ ప్రాంతంలోని పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ సుదర్శన్, పోలేపాక యాదయ్య, ఎలగందుల అంజయ్య, బాలగోని సత్యనారాయణ, సలిగంజి వీరాస్వామి, యాస జనార్దన్ రెడ్డి, సాల్వాద్రి రవీందర్, కట్ల యాదగిరి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేఎచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా యాట ప్రవీణ్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు

### -కార్యక్రమంలో పాల్గొన్న కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), జూన్ 16(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన యాట ప్రవీణ్ ముదిరాజ్ 30 వ పుట్టినరోజు వేడుకలు కేఎచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ప్రవీణ్ కి శాలువతో



సత్కరించి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. ఈ కార్యక్రమంలో దండు ప్రసన్న, యాట మల్లేష్,నారబోయిన రాజు,అరే నరేష్,దండుమల్లేష్,దండు నవీన్,మటూరి సాయి,సృజన్,ఉదేశ్,నర్సింహ, మహేష్, సాయి, శశికుమార్, మత్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## వాహన వాయు కాలుష్యంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**మోత్కూరు,జూన్ 16(వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాలడుగులో సోమవారం తెలంగాణ కాలుష్య నియం త్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలో వాహన వాయు



కాలుష్యం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైట్రోజన్ ఆక్సైడ్లు ఓజోన్ పొరకు హాని కలిగిస్తాయని, కార్బన్ మోనాక్సైడ్ భూమిని వేడెక్కిస్తుందని, సూక్ష్మ ధూళికణాలు ఊపిరితిత్తులలో చేరుతాయని అన్నారు. ఈ సందర్భంగా వాహనాలకి సరైన సమయంలో సర్వీసింగ్, మరమ్మత్తులు చేయించాలని, నడక ఆరోగ్యానికి మంచిదని తక్కువ దూరాలకు నడిచి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై కమలాకర్ రెడ్డి ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

**యాదాద్రి,జూన్ 16(వార్తా వేదిక సూర్య):** కొత్తగా యువజన,క్రీడలు,మత్స్యశాఖ మంత్రి పదవి చేపట్టిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జంగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి



శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్‌కి సంబంధించిన సమస్యలను తీర్చడానికి సహకరిస్తాను అని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జంగయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు ధన్రాజ్ ముదిరాజ్,ట్రెజరర్ మహేశ్వర్ ముదిరాజ్,జాయింట్ సెక్రటరీ విష్ణువర్ధన్ ముదిరాజ్,కార్యవర్గ సభ్యులు బండారి ప్రసాద్ ముదిరాజ్,శివ ముదిరాజ్,వెంకటేష్ ముదిరాజ్,అశ్విన్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## ప్రజల చావుల మీద అధికారంలోకి రావాలని

# ప్రతిపక్షాలు చూస్తున్నాయి

- ఆర్థికంగా విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అప్పజెప్పారు.
- అప్పులు తీరుస్తూ ఆర్థికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేస్తున్న
- లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి

**యాదాద్రి భువనగిరి, జూన్ 16(వార్తా వేదిక సూర్య):**
రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఆత్మకూరు మండలం రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రైతు వేదిక నుంచి హాజరయ్యారు.

ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు.

ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు.

నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు.

గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.

రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.

గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.

ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల



ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు.

రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు.

సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్ల,



రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు.

గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు.

ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు.

సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## సెంటర్ ఫర్ దళిత స్టడీస్ భవనాన్ని సందర్శించిన ఏంఎన్ఎస్ యూత్ నాయకులు

**హైదరాబాద్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):**
బోరబండలోని "సెంటర్ ఫర్ దళిత స్టడీస్" భవనాన్ని సందర్శించిన మూడ నమ్మకాల నిర్మూలన సంఘం (ఏం ఎన్ ఎస్ ) యూత్ నాయకులు. సెంటర్ ఫర్ దళిత స్టడీస్ భవనాన్ని మొత్తం 9 అంతస్తులతో ఎంతో ప్రత్యేక అక్షరణగా నిలవడానికి ఒక్క ఒక్క అంతస్తుకు ఒక్కో అద్భుతం అయిన ప్రణాళికతో రూపు దిద్దుకుంటుంది. ఇందులో ముఖ్యమైనవి 500 లోపు మందితో ఏదైనా సమావేశం పెట్టుకోవటానికి ఒక పెద్ద ఆడిటోరియం. రెండు కాన్ఫరెన్స్ హాల్స్, వచ్చే అతిథుల కోసం వసతి రూములు, అన్నిటికంటే పైన బౌద్ధ విహారం ఆకారంలో ఒక పెద్ద ప్రణాళికతో బుధ విహార్ %ు% మ్యూజియంతో పాటు అందరికీ ఉపయోగపడేలా ఒక లైబ్రరీని నిర్మిస్తున్నారు. ఈ భవన నిర్మాణ పనులు 85% వరకు అయిపోయాయి ఇంకా ఆడిటోరియంలో అయితే ప్రోగ్రాంలు కూడా నడుస్తున్నాయి.

ఈ సెంటర్ ఫర్ దళిత స్టడీస్ అందరికీ అందుబాటులో వస్తె ఇది



ఎంతో మంది విద్యార్థులక్కున కేంద్రంగా మారపోతుంది మరియు ఎంతో మంది మేధావులను తయారు చేయబోతుంది. ఈ సెంటర్ అవకాశాలను ప్రతి దళిత-బహుజన విద్యార్థులు భవిష్యత్తులో ఉపయోగించుకోవాలని ఏం ఎన్ ఎస్ యూత్ విభాగం యావత్తు ప్రజానికానికి పిలుపునిస్తుంది. అక్కడే ఉన్న భవన ఇంచార్జ్ మరియు స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ వాది అయిన మధు అన్నతో ఒక గంటకు పైన మాట్లాడటం జరిగింది. మధు అన్న ఈ సెంటర్ ఫర్ దళిత స్టడీస్ ను ఇంకో రెండు నెలలోపు ప్రారంభించబోతున్నారు అని చెప్పాడు. కొద్ది రోజుల క్రితమే బట్టి విక్రమార్క డిప్యూటీ సిఎం ఆ భవనాన్ని సందర్శించి అతి త్వరలో పనులు పూర్తి చేసి దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని చెప్పాడు అని భవన ఇంచార్జి చెప్పడం హర్షించ దగ్గ విషయం. ఈ సెంటర్ ఫర్ దళిత స్టడీస్ ను సందర్శించడానికి ఏం ఎన్ ఎస్ యూత్ తరుపున వరుణాసుర, వినయ్, అశోక్ చక్రవర్తి, లక్ష్మీకాంత్, సందీప్ మరియు చైత్ర వెళ్ళడం జరిగింది. భవన నిర్మాణ ఇంచార్జ్ మధు అన్న గైడ్ చేశారని వారు తెలిపారు.

## సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

### శివ శివానీ డిగ్రీ కళాశాల నూతన శాఖ ప్రారంభోత్సవంలో ఎంపీ ఎస్. నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):**
సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి అని ఎంపీ ఎస్. నిరంజన్ రెడ్డి అన్నారు. సంపతి శివ శివానీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ హైదరాబాద్ సోమాజిగూడలోని జయ గార్డెన్ ఎదురుగా కొత్త శాఖను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యుడు (రాజ్యసభ) ఎస్. నిరంజన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే వై. శ్రీనివాస్ రెడ్డి, మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ఎస్. ఆరతి, ఎస్.పి. సంపతి శివశివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెసిడెంట్ %ు% చీఫ్ ఎగ్జిక్యూటివ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఎస్. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అధ్యక్షుడు %ు% చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఎస్. ఆరతి మాట్లాడుతూ.. " మా విద్యా సంస్థ ఆరు దశాబ్దాల విద్యా నైపుణ్యం, విద్యలో నాయకత్వ సంప్రదాయాన్ని గర్వంగా ముందుకు తీసుకువెళుతోంది. తన కొత్త శాఖను ప్రారంభించినట్లు గర్వంగా ఉంది. విద్యార్థి-కేంద్రీకృత ప్రయోజనాలు & కార్యక్రమాలు: విద్యా నైపుణ్యానికి మద్దతు ఇవ్వడానికి, ప్రతిఫలమివ్వడానికి మెరిట్-ఆధారిత స్కాలర్‌షిప్‌లు. డిగ్రీ కోర్సులతో పాటు యూపీఎస్సీ ఫౌండేషన్ కోచింగ్ - గ్రాడ్యుయేషన్ స్థాయి నుంచి పోటీ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తుందన్నారు. ఆచరణాత్మక, వాస్తవ-ప్రపంచ పరిశ్రమ బహిర్గతం, వ్యాపార పరస్పర చర్య కోసం ప్రత్యేకమైన బీబీఏ 1-వారం కార్పొరేట్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్. ఈ కొత్త క్యాంపస్ అందుబాటులో ఉన్న, విలువ ఆధారిత విద్యతో ఎక్కువ మంది విద్యార్థులను శక్తివంతం చేయాలనే మా ముఖ్య ఉద్దేశం. సమాజానికి దోహదపడే భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న గ్రాడ్యుయేట్‌లను పెంపొందించడం మా లక్ష్యం అన్నారు."

అనంతరం శివ శివాని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. సారికా రాజ్ మాట్లాడుతూ: "ఈ బ్రాంచ్ ప్రారంభం అన్ని వర్గాల విద్యార్థులకు సమగ్రమైన, సరసమైన విద్యను అందించడానికి మా లక్ష్యం. అందించే కోర్సులు బీబీఏ (బిజినెస్ అనలిటిక్స్), బీబీఏ



స్పెషలైజేషన్లు: (ఫైనాన్స్, మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్సెస్, రిటైల్ మేనేజ్‌మెంట్), బీఎస్సీ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %ు% మెషిన్ లెర్నింగ్), బీ.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీ.కాం (బిజినెస్ అనలిటిక్స్), బీసీఏ (జనరల్)" ప్రారంభోత్సవంలో క్యాంపస్ టూర్ మరియు అధ్యాపకులతో సంభాషణ కూడా ఉన్నాయి, శివ శివాని డిగ్రీ కళాశాల విద్యార్థులకు విజయవంతమైన భవిషత్తు రూపొందించడంతో ముందుకు కొనసాగిస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.


## ప్రైవేటు స్కూళ్ల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

### ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి భువనగిరి, జూన్ 16(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు స్కూళ్ళలో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నివారించాలని ఎస్ యు ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం ఎస్ యు ఐ నాయకులు సురుపంగ చందు మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్ళలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పేరెంట్స్ కమిటీ సూచనల మేరకు ఫీజులను తీసుకోవాలని, పుస్తకాలను స్కూళ్ళలో విక్రయించకూడదని, ఫిట్‌నెస్ లేని బస్సులను నడపవద్దని, ఎలాంటి అనుమతులు లేని స్కూళ్లను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, తరగతులు ప్రారంభం కాకముందే 50 శాతం ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థుల సంఖ్యపరంగా బోధన సిబ్బంది లేకపోవడం, విద్యార్హత లేని వారితో విద్యా బోధనలు చేస్తు విద్యార్థుల పై జరుగుతున్న ఆర్థిక దోపిడీని అరికట్టి న్యాయమైన విద్యా హక్కులను విద్యార్థులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ యు ఐ నాయకులు ఎండి. అసద్ తదితరులు పాల్గొన్నారు.







# రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేస్తాం

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి**

**నల్లగొండ, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** రైతు భరోసా కింద 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతాంగం అందరికీ 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల ద్వారా నిర్వహించిన "రైతు నేస్తం" కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతులను రాజుగా చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేయడంలో భాగంగా రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు.

రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల నిధులను రైతుల ఖాతాలలో జమ చేస్తామని చెప్పారు.గతంలో మాదిరిగానే రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇచ్చి వాణిజ్య పంటలు పండించే విధంగా ప్రోత్సహించాలని, ముఖ్యంగా సోలార్ ద్వారా పంపుసెట్లు నిర్వహించుకునే విధంగా వారిని తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను వేదిక నుండి ఆదేశించారు.రైతు వేదికలలో అనుభవజ్ఞుల ద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధించే విధంగా, నూతన సాంకేతికత పై రైతులకు అవగాహన కల్పించాలని, అవసరమైతే నిష్ణాతుల ద్వారా రైతు వేదికల ద్వారా తెలియజేసేందుకు గౌరవ వేతనం కూడా ఇవ్వాలని, సోలార్ పంప్ సెట్ల ప్రయోజనం, భూసారం ఆధారంగా ఏ పంటలు వేస్తే మంచి లాభాలు వస్తాయో తెలియజేయాలని, ముఖ్యంగా ఉద్యాన, పండ్లతోటల పండించే విధంగా ప్రోత్సహించాలని, పంట మార్పిడి చేయాలని ,రైతుల ఆలోచనలో చైతన్యం తీసుకొచ్చే విధంగా చూడాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి 10 సంవత్సరాలలో కేవలం 16 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేస్తే ,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎవరూ చేయని విధంగా కేవలం 4 నెలల్లో 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని తెలిపారు . సన్న వడ్లు పండించిన రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పడమే కాకుండా, 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేశామని,ఈ సంవత్సరం రెండు కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీ బిల్లుల పెండింగ్లో ఉంచిందని, ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ కూడా చేయలేదని,

8 లక్షల 29 వేల కోట్ల రూపాయలు అప్పులను మిగిల్చి తమకు అప్పగించగా, ఒక్కో వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ ముందుకు వెళ్తున్నామని ,విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ తోపాటు ,ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లిస్తున్నా మని, అలాగే అప్పులు చెల్లిస్తున్నామని 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని ,వ్యవసాయం పై లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేశామని,

సివిల్ సర్వీస్ చదువులు చదివే వారికి రాజీవ్ గాంధీ స్కాలర్షిప్ కింద రెండు లక్షల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావ్ మాట్లాడారు. కాగా చింతపల్లి మండలం నసర్ల పల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు బిక్కని రాణమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి తో ముఖతా ముఖి మాట్లాడుతూ తనకు నాలుగు ఎకరాల పొలం ఉందని, సన్న వడ్లు వేయడం జరిగిందని, 8 పుట్లు పండిందని, ప్రభుత్వం తనకు 1,80000 రుణమాఫీ చేసిందని, బోనస్ కింద 15000 వచ్చిందని, 17వేల 100 రైతు భరోసా వచ్చిందని తమ కుటుంబం అందరూ సంతోషంగా ఉన్నారని, తనకు ఇద్దరు పిల్లలని, చదువుతున్నారని ప్రభుత్వం తమను ఇలాగే ఆదుకోవాలని, రైతు భరోసా, బోనస్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ముఖ్యమంత్రి రాణమ్మ తో మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని, చదువుకుంటే నే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి1600 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభించారు. కాగా రైతు నేస్తం కార్యక్రమానికి రాష్ట్రస్థాయిలో పలువురు మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లు ఎంపీలు ఎమ్మెల్సీలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ జానయ్య వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొనగా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, దేవరకొండ ఆర్డీవో రమానారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్,మండల వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు రైతు వేదిక పక్కనే గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఇక్కడ 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండగా, అవన్నీ శిథిలావస్థకు రాగా రాగా వాటిని మరమ్మత్తు చేయించి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు కోరగా, ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆ తర్వాత పక్కనే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు పరిశీలించారు. లబ్ధిదారులు మమ త తో మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇంటిని పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



### కాంగ్రెస్ నాయకుడు దొడ్డి కిష్టయ్య మృతికి నివాళులర్పించిన

## పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్

**చిట్యాల రూరల్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దొడ్డి కిష్టయ్య మృతి చెందడంతో వారి మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి దాన సంస్కారాలకు 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో తాళ్ల వెల్లంల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలమెట్ల సైదులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగు చంద్రమౌళి చికిలమెట్ల పెద్దలు బక్కయ్య దొడ్డి రవి దొడ్డి ముత్తయ్య దొడ్డి సైదులు ఎస్ కే సలీం దొడ్డి బిక్షం శ్రీను శ్రీనివాస్ సురేష్ ప్రసాద్ ఈశ్వరయ్య రామలింగయ్య శంకర్ సదానందం పాల్గొన్నారు.



**చిట్యాల, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** రైతులతో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు వేదిక ల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏను రఘు మా రెడ్డి గుండ్రాంపల్లి సుంకేనపల్లి.ఏపూర్ రైతులు పాల్గొనడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిట్యాల మండలం లిఎంపీడీఓ విజయలక్ష్మి మరియు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు విడతలలో 2004.83 కోట్ల రూపాయల రుణమాఫీ

**నల్లగొండ, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లాలో 2024 సంవత్సరంలో విడతలవారీగా రుణమాఫీ పొందిన లబ్ధిదారుల వివరాలను, ఆయా గ్రామ





పంచాయతీల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటన తెలిపారు. మొత్తం నాలుగు విడతలలో రెండు లక్షల 33981 మంది రైతుల ఖాతాలలో 2004.8 3 కోట్ల రూపాయల రుణమాఫీ అయిందని, ఈ వివరాలన్నింటినీ గ్రామపంచాయతీ వద్ద ప్రదర్శించిన ఫ్లెక్సీలలో స్పష్టంగా పేర్కొనడం జరిగిందని, ఎవరెవరికి ఎంత రుణమాఫీ అయిందో రైతులు గ్రామపంచాయతీ వద్ద ప్రదర్శించిన ఫ్లెక్సీలో చూసుకోవచ్చని ఆమె వెల్లడించారు. రుణమాఫీకి సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారిని లేదా జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

### కేటీఆర్ మీద పెట్టిన

## అక్రమ కేసు ఎత్తివేయాలి

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు సభ్యులు నల్గొండ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** కేటీఆర్ మీద పెట్టిన అక్రమ కేసులో భాగంగా ఈరోజు ఫార్ములా -ఈ కేసు విచారణ నిమిత్తం ఏసీబీ ముందు కేటీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో వారికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలంగాణ భవన్‌లో హరీష్ రావుని కలిసి తమ మద్దతును తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య,భాస్కర్ రావు,మల్లయ్య యాదవ్, కంచర్ల భూపాల్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి టీవీఎన్ రెడ్డి,రేటినేని ముత్యపు రావు,దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



### ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి

## ఓఆర్ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు పంపిణీ

**నల్లగొండ, జూన్ 16 (వార్తా వేదిక సూర్య):**
పానుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డయేరియా నిలుపుదల ప్రచార కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పద్మ జిల్లా ఇమేజెస్ అధికారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో డి ఐ ఓ డాక్టర్ పద్మ మాట్లాడుతూ.. మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితిలో చిన్న పిల్లలలో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి కనుక ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు పంపిణీ చేయడం జరుగినది. ఈనెల 16వ తారీకు నుంచి 30వ తారీకు వరకు వీటిని వినియోగించడం గురించి ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి.

జిల్లా అంతట ఈ కార్యక్రమం జరుగుతుందని, వైద్యాధికారులు సిబ్బంది ఈ విషయంలో సరియైన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఓఆర్ఎస్ వాడకం గురించి తెలిపారు.ఒక ప్యాకెట్ను లీటర్ మంచి నీటిలో కలుపుకొని నీళ్ళ విరేచనాలు ఉన్న పిల్లలకి త్రాపాలని సూచించారు. ఇది ఒక్కరోజు మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి తిరుపతిరావు జిల్లా మాస్ మీడియా అధికారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిల్ప , కృష్ణ ఎస్. ఒ.,డిపిఓ విష్ణు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల భవిష్యత్తు దిశగా రైతునేస్తం

**రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జూన్ 16(వార్తా వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో "రైతునేస్తం రైతులతో ముఖాముఖి" టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారితో కలిసి పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ముఖ్యమైన పథకాలను వివరించారు. ముఖ్యంగా సాగునీటి వనరుల అభివృద్ధి, ఎరువుల, విత్తనాల సరఫరా,



మార్కెట్ సదుపాయాలు, రుణ మాఫీపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను విని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలు నాయక్ హామీ ఇచ్చారు. సీఎం గారి సంకల్పంతో రాష్ట్రంలో వ్యవసాయం లాభసాటిగా మారేందుకు చేపడుతున్న చర్యలను రైతులు ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం, రైతుల మధ్య నేరుగా సమీక్షా వేదిక ఏర్పడడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, ఆర్డీఓ రమణారెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బంగారం అంటే చాలా ఇష్టం : నటి శ్రీ గౌరీ ప్రియ

**హరా గోల్డ్ & డైమండ్స్ ప్రారంభించిన గౌరీ ప్రియ**

**హైదరాబాద్,జూన్ 16(వార్తా వేదిక సూర్య):**
జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయం పక్కన హరా గోల్డ్ & డైమండ్స్ ప్రీమియం జ్యువెలరీ షోరూమ్‌ను ప్రఖ్యాత నటి శ్రీ గౌరీ ప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ.. "ఆభరణాలు కేవలం ఒక అనుబంధం మాత్రమే కాదు, ఇది ఒక భావోద్వేగం. ఈ గ్రాండ్ లాంచ్‌లో భాగమైనందుకు నేను సంతోషిస్తున్నాను, హరా వారి పనితనం, మోడళ్లు హస్తకళ, చక్కదనంతో నిజంగా ఆకట్టుకున్నాయి, నాకు కూడా బంగారం అంటే చాలా ఇష్టం నా దగ్గర కలెక్షన్స్ చాలా ఉన్నాయి" అని అన్నారు.
"అసాధారణమైన సేవ మరియు సమగ్రతతో చేయబడిన బంగారం మరియు ధృవీకరించబడిన వజ్రాలను అందించడానికి బ్రాండ్ కట్టుబడి ఉంది ప్రతి కస్టమర్ యొక్క ఆభరణాల కలను స్వచ్ఛత, విశ్వాసం మరియు అందాన్ని ప్రతిబింబించి సాకారం చేయడమే మా లక్ష్యం. మీ విలాసవంతమైన బంగారం మరియు వజ్రాల ఆభరణాల షాపింగ్ గమ్యస్థానం ఇది అని హరా గోల్డ్ %డ% డైమండ్స్ వ్యవస్థాపకురాలు షానిలా రెడ్డి తెలిపారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**అచ్చంపేట, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న గూడు లేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి స్తోమత లేనిగ్రామీణ పేద వారికి ఇండ్లు కట్టుకోవడానికి మన కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ప్రకారం ఈ రోజు అచ్చంపేట మండలం పరిధిలోని సింగారం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ ఆదేశాల మేరకు ప్రొసీడింగ్ తీసుకున్న లబ్ధిదారుల స్థలములలో మాజీ ఎంపిపి రామ నాథం, అచ్చంపేట విజయ్ డెయిరీ అధ్యక్షులు దొడ్ల నర్సయ్య యాదవ్, సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మంజుల, హౌసింగ్ ఏఈ గ్రామంలో ని లబ్ధిదారుల స్థలములలో ఇల్లనిర్మాణానికి గాను ముగ్గులు పో యించారు, ఈ కార్యక్రమంలో సింగారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 106 పట్టా భూములను ప్రొహిబిటెడ్ జాబితా నుండి తొలగించాలి

## - ఆర్డీవోకు బాధిత రైతుల వినతి

**చౌటుప్పల్, చౌటుప్పల్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని



అల్లాపురం గ్రామానికి చెందిన రైతులు సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 106 లోని పట్టా భూములను ప్రొహిబిటెడ్ జాబితా నుండి తొలగించి తమను ఆదుకోవాలని కోరుతూ సోమవారం చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ కోలను శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు జయంతి జంగయ్య, బాధిత రైతులు అర్ధ వెంకట్ రెడ్డి, భూతం ముత్యాలు, వరకాంతం మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, ముత్యాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ

## రాయితీకి ఆదేశాలిచ్చిన డిఈఓకు కృతజ్ఞతలు

## టియూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు రాంరెడ్డి

**చౌటుప్పల్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలలో ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు లో రాయితీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా యూనియన్ పక్షాన డీఈఓ ను కోరిన వెంటనే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు



ఉత్తర్వులను అమలు చేయడం కోసం మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రభ చౌటుప్పల్ డివిజన్ స్టాఫ్ రిపోర్టర్ దోనూరు రాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలలో పాఠ్యపుస్తకాల అమ్మకాలను, ఇష్టానుసారంగా చేస్తున్న ఫీజుల వసూలును అరికట్టాలని, ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన పాఠశాలలపై కఠినచర్యలు తీసుకోవాలని దోనూరు రాంరెడ్డి కోరారు.

# ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకస్తున్న మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

- ట్రినిటీ పాఠశాలలో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలి
- ట్రినిటీ గుర్తింపును రద్దు చేయాలి
- మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్






**చౌటుప్పల్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ట్రినిటీ పాఠశాలలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ స్టేషనరీ ఐటమ్స్ అమ్ముతున్నారు విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ అన్నారు ... సోమవారం రోజున ట్రినిటి ప్రవేటు విద్యా సంస్థ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థలు అక్రమంగా లు అమ్ముతూ లక్షల రూపాయలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారు తరచుగా అంతేకాకుండా 15000 నుంచి 35000 వరకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పేరుతో వారి యొక్క కళాశాల పాఠశాల పేర్లు ముద్రించి అమ్ముతున్నారు. ఇలా తరచుగా జరుగుతున్నటువంటి పాఠశాల కళాశాలల పైన ఎటువంటి విద్యాశాఖ అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇప్పటివరకు జోక్యం చేసుకోకుండా నిద్రిస్తున్నారు. మండలంలో ఉన్నటువంటి ఎంఈఓ గారు ప్రైవేట్ స్కూళ్లకు కొమ్ము కాస్తూ స్టేషనరీ వ్యాపారని నడుపుతున్న గాని నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు మండలంలో ఉన్నటువంటి విద్యాధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి స్టేషనరీ వ్యాపారం నరికట్టాలి చేయని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయం జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ మండల ఉపాధ్యక్షుడు దోనూరు శ్రావణ్ ,బండారి విక్రమ్,మండల కమిటీ సభ్యులు,మణికంఠ,సందీప్ ,జయంత్ ,రాము,మహేష్,శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మరుద్వతి అమ్మవారి దేవస్థాన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**చౌటుప్పల్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** తేదీ జూన్ 16 సోమవారం రోజున స్థానిక పద్మ వంశీ ఫంక్షన్ హాల్ నందులి శ్రీశ్రీశ్రీ మరుద్వతి (మద్దెలమ్మ) అమ్మవారి దేవస్థాన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోశిక స్వామి మాట్లాడుతూ చౌటుప్పల మున్సిపాలిటీలో మద్దెలమ్మ దేవాలయం 2018 వ సంవత్సరంలో నిర్మాణం జరుపుకొని ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో చౌటుప్పల పట్టణ ప్రజల నుండి అమ్మవారికి బోనాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ దేవాలయంలో శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయాన్ని నిర్మించుకొని చౌటుప్పల భక్తుల ఇంట ఇలవేల్పుగా మారడం జరిగిందని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశాలి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తిరందాసు ధనుంజయ గారు విచ్చేసి మాట్లాడుతూ పద్మశాలీల కులదైవం మార్కండేయ స్వామి దేవాలయం ప్రక్కన సాయి శ్రీనివాస మణికంఠ కాలనీలో స్థాపించిన శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో గత ఎనిమిది సంవత్సరాలుగా పూజ లు అందుకొని, ప్రజల నుండి అమ్మవారికి బోనాలు సమర్పించుకొని ఘనంగా నిర్వహిస్తున్న దేవస్థాన కమిటీకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది. తదనంతరం 15 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీశ్రీశ్రీ మరుద్వతి (మద్దెలమ్మ) అమ్మవారి దేవస్థానం నూతన కమిటీ గా శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, దేవాలయ అధ్యక్షులుగా. గుర్రం నరసింహ, ప్రధాన కార్యదర్శిగా. గోశిక అంజయ్య, కోశాధికారిగా. పిల్లలమర్రి యాదగిరి, ఉపాధ్యక్షులుగా. వనం రాజు, చిక్క నరహరి, సహాయ కార్యదర్శిగా. కందగట్ల ఆనంద్, గౌరవ సభ్యులుగా. సుంకి రవికుమార్, కడవేరు శంకరయ్య, కర్నాటి శ్రీనివాస్, గోశిక భాస్కర్, వేముల ధనంజయ, మహిళా సభ్యులుగా. కోడి వనిత, వనం జయశ్రీ, బడుగు పావని, గడ్డం పద్మ, గౌరవ సలహాదారులుగా. గోశిక సత్యనారాయణ, బడుగు శ్రీరాములు, గోశిక రవి, గోశిక అంజయ్య (గోరయ్య), గోశిక కరుణాకర్ గార్లను ఎన్నుకోవడం జరిగింది.

# రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## కుంట్లగూడెం, పంతంగి గ్రామాలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి

**చౌటుప్పల్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని కుంట్లగూడెం, పంతంగి గ్రామాలలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశం ను రైతుల పెద్ద ఎత్తున హాజరై విన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 3వ ఫేస్ రైతు నేస్తం కార్యక్రమంను 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసి సీఎం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎం రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి నూతన వ్యవసాయ సాంకేతికత పరిజ్ఞానం గురించి, రాష్ట్ర వ్యాప్తంగా



రైతులు అనుసరిస్తున్న నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవడం, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులను సులువుగా ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమాలలో చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, మాజీ ప్రజా ప్రతినిధులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, జంగయ్య తదితరులతో పాటు అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# హస్తకళల కేంద్రం సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

**దండు మల్కాపురం, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** భారతీయ ప్రాచీన హస్తకళలు అద్భుత మనీ ట్రైనీ ఐఏఎస్ అధికారులు అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మినీ క్రాఫ్స్ హస్తకళల కేంద్రాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన సౌరబ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కర్లాన్ చిగ్తి యాన్వి, కొయ్యడా ప్రణయ్ కుమార్ లు సందర్శించారు. భారతీయ ప్రాచీన హస్తకళలైనా బ్లాక్ ప్రింటింగ్ స్క్రీన్ ప్రింటింగ్ బాతిక్ ప్రింటింగ్, టై అండ్ డై పద్ధతిలో నూలు వస్త్రాలను తయారు చేసే పద్ధతిని పరిశీలించారు. తెలంగాణ క్యాడర్కు కేటాయించిన 2024 ట్రైనీ ఐఏఎస్ ల బృందం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణలో తెలంగాణ దర్శన్ లో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో ఇక్కడికి వచ్చారు.

పర్యావరణానికి హాని కలగకుండా నూలుతో తయారైన వస్త్రాలపై, ప్రకృతి నుంచి సేకరించిన రంగులతో తయారైన వస్త్రాలు ధరించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి సైతం మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు ప్రాచీన భారతీయ హస్తకళలకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో టెక్స్టైల్ పార్కులో మిమి క్రాఫ్ట్స్ పేరుతో హస్తకళల కేంద్రాన్ని ప్రారంభించామని మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నామని ఈ కేంద్రం వ్యవస్థాపకుడు ఫ్యాషన్ డిజైనర్ కే.కృష్ణమూర్తి వారికి వివరించారు. కేంద్ర నిర్వాహకురాలు పుష్పలత, మర్రి చెన్నారెడ్డి మానవ వరులు అభివృద్ధి సంస్థ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పెద్ద బోయిన, చేనేత జోలి శాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రామ్ రెడ్డి, మల్కాపురం పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకి రజకులు అధిక సంఖ్యలో తరలిరండి

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్

**చౌటుప్పల్, జూన్ 16(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ పిలుపునిచ్చారు .భువనగిరిలో చేతి వృత్తిదారుల సంఘం భవనంలో జరిగిన జిల్లా ఆఫీసుబేరర్ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా రజక వృత్తిదారుల సమస్యలు ఆరు డిమాండ్ల సాధన కోసం రేపు జూన్ 17న జరిగే ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాకు రజకులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉచిత విద్యుత్ పథకం బిల్లులు వేలల్లో పేరుకుపోయాయని ఈ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడిచిన బిల్లు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కరెంటోల్లా బెదిరింపులకు రజకులు ఇబ్బందులకు గురవుతున్నారని వీటన్నిటిని ఎదుర్కోవాలంటే ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో




ప్రతి రజకుడు భాగస్వామ్యం కావాలని రజకుల హక్కుల కోసం సాధన కోసం తమ వంతు కృషిగా ముందడుగు వేయాలని , ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే రజకులకు దోబీఘాట్ స్థలాలు, కమ్యూనిటీ హాల్ కేటాయించాలని రజకులకు 50 సంవత్సరాలు వయసు వచ్చేసరికి నిలబడి ఇస్త్రీ చేయటం వల్ల కాళ్లు చచ్చి పడడంతో పాటు పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ,కావున ప్రభుత్వం స్పందించి చేనేత,గీత వృత్తిదారులకు ఇస్తున్నట్లు పెన్షన్ 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ ఇవ్వాలని, రజకులకు రక్షణ చట్టం చేయాలని , ఉచిత విద్యుత్ పథకం %ా%2 నుండి %ా%4 గా మార్చాలని ,వృత్తిదారులకు రూ.5 లక్షల బీమా పథకం ఏర్పాటు చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం జిల్లా నుండి రజకులు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ అధ్యక్షతన జరగగా,జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి, వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా సహాయ కార్యదర్శి వడ్డేమాన్ రవి,జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్, మంద్రా కోటయ్య, మెతుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# 'కుబేర' కంప్లీట్‌గా శేఖర్ కమ్ముల ఫిల్మ్ మేమంతా కంఫర్ట్ జోన్: కింగ్ నాగర్జున

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర', పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్‌ఎల్‌పి పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు.

కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో రాజమౌళి 'కుబేర' ట్రైలర్ ని లాంచ్ చేశారు. కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. ఈ వేడుకకు వచ్చిన అభిమానులందరికీ థాంక్యూ. ధనుష్ టప్ కలసి వర్క్ చేయడం ఒక హానర్‌గా భావిస్తున్నాను. తను ఒక క్యారెక్టర్ లో పెర్ఫార్మ్ చేసే విధానం అవుట్ స్టాండింగ్. తనకి మరిన్ని విజయాలు రావాలి.తనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కుబేర గురించి మాట్లాడాలంటే నాకు శేఖర్ కమ్ముల గుర్తుకొస్తారు. ఇది కేవలం శేఖర్ కమ్ముల ఫిలిం. మేమందరం ఇందులో పాత్రలు మాత్రమే. ఆయన కంఫర్ట్ జానే నుంచి బయటికి వచ్చి తీసిన సినిమా. మమ్మల్ని కూడా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకొచ్చాడు. మాయాబజార్ చూసినప్పుడు అది కె.వి రెడ్డి ఫిల్మ్ అంటాం. లాగే కుబేర కూడా శేఖర్ కమ్ముల ఫిలిం.

శేఖర్ కమ్ముల కోసమే ఈ సినిమా చేయడం జరిగింది. ఈ సినిమా హిట్ అవుతుందని శేఖర్ కాన్ఫిడెంట్‌గా చెప్తుంటే చాలా ధైర్యంగా అని పిస్తుంది. శేఖర్‌పై పూర్తి నమ్మకం. ఉంది దేవిశ్రీ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. పాటలు వింటుంటే పూనకం వస్తుంది. మీరు ఉన్నంతవరకు ఏఎన్ఆర్ లీవ్స్ ఆన్. ఐ లవ్ యూ టు ఆల్'అన్నారు.

# "రాజా సాబ్" అన్ని బాక్సాఫీస్ రికార్డులు తిరగరాస్తుంది- టీజీ విశ్వప్రసాద్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. "రాజా సాబ్" సినిమా డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర టీజర్ లాంఛ్ ఈవెంట్ ను అభిమానులు, అంచనాలు అన్నీ అందుకుంటూ మా సినిమా అన్ని బాక్సాఫీస్ రికార్డ్స్ బ్రేక్ చేస్తుంది. ప్రభాస్ గారు వరల్డ్ సినిమాకు బిగ్గెస్ట్ ఐకాన్. ఆయనతో కలిసి మూవీ చేయడం ఎంతో హ్యాపీగా ఉంది. ప్రభాస్ గారితో ఈ మూవీ గురించి డిస్కస్ చేసినప్పుడు కొన్ని నిమిషాల్లోనే ఓకే చేశారు. మారుతి గారు బెస్ట్ డైరెక్టర్. "రాజా సాబ్" సినిమా బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు మిమ్మల్ని ఎంటర్ టైన్ చేస్తూనే ఉంటుంది. 2024లో మా సంస్థ



మూవీ లవర్స్ కేరింతల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ - "రాజా సాబ్" సినిమా టీజర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. "రాజా సాబ్" మా సంస్థ నుంచి వస్తున్న బిగ్గెస్ట్ ఫిల్మ్. ఈ సినిమా కోసం మరే సినిమాకు నిర్మించని బిగ్గెస్ట్ ఇండోర్ సెట్ వేశాం. వీఎఫ్ఎక్స్, మేకింగ్ గ్రాండియర్ లో థర్డ్ బిగ్గెస్ట్ మూవీ అని చెప్పగలను. "రాజా సాబ్" మొదలుపెట్టినప్పటి నుంచి భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. మీ నుంచి వచ్చిన కొన్ని చిత్రాలు నిరాశపరిచాయి. ఆ లోటును "రాజా సాబ్" సినిమా భర్తీ చేస్తూ అతి పెద్ద విజయాన్ని సాధించబోతోంది. ఈ సినిమా కోసం మారుతి గారు ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు 120 డేస్ కష్టపడ్డారు. 40 నిమిషాల క్లైమాక్స్ ఎపిసోడ్ రాజా సాబ్ మూవీకి హైలైట్ అవుతుంది. ప్రభాస్ గారి లాంటి పెద్ద హీరోకు మ్యాచ్ అయ్యేలా నెగిటివ్ రోల్ కు సంజయ్ దత్ గారిని తీసుకున్నాం. రాజా సాబ్ మూవీకి సీక్వెల్ పాన్ వరల్డ్ స్థాయిలో ఉంటుంది అన్నారు.

# జూన్ 28న 'హనుమాన్ జంక్షన్' రీ-రిలీజ్

2001లో విడుదలైన హనుమాన్ జంక్షన్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించింది. యాక్షన్ అద్భుతమైన హ్యూమర్ మేళవించిన



ఈ సినిమాలో అర్జున్, జగపతి బాబు, వేణు ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రముఖ దర్శకుడు మోహన్ రాజా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆయన తరువాత తమిళ 'జయం', 'తనీ ఒరువన్', 'గాడ్‌ఫాదర్' వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు.

లయ, స్నేహ, విజయలక్ష్మి కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం, కోవై సరళ, అలీ, ఎల్.బి. శ్రీరామ్, ఎం.ఎస్. నారాయణ, వేణు మాధవ్ వంటి ప్రముఖులు హాస్య పాత్రలతో ప్రేక్షకులను అలరించారు.

ఎడిటర్ మోహన్ స్థాపించిన ఎం.ఎల్. మూవీ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎం.వి. లక్ష్మి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే సంభాషణలు, కామెడీ, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు కల్ట్ స్టేటస్‌ను తీసుకువచ్చాయి. ఇప్పుడీ ఎవర్ గ్రీన్ ఎంటర్‌టైనర్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లో అలరించబోతోంది. హనుమాన్ జంక్షన్ ను జూన్ 28న మళ్లీ థియేటర్లలో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం అనౌన్స్ చేసింది.

# తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుక సక్సెస్ : 'దిల్' రాజు




తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హైటెక్స్ వేదికగా అంగరంగ వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, సినీ పరిశ్రమకు కృతజ్ఞతలు తెలియజేయగానికి ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ ఐఏఎస్‌లు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ గారు మాట్లాడుతూ "గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో.. సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి గారి గైడెన్స్‌తో, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు గారి ఓవరాల్ సూపర్‌విజన్‌లో సక్సెస్‌ఫుల్‌గా తెలంగాణ గద్దర్ అవార్డ్స్ వేడుకను నిర్వహించుకున్నాం. అవార్డ్ వేడుకకు సక్సెస్‌కు కారణమైన ప్రతి ఒక్కరికి, సినీ అభిమానులకు, సినీ పరిశ్రమకు నా కృతజ్ఞతలు అని తెలిపారు. దిల్ రాజు మాట్లాడుతూ " తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుకను బిగ్ ఈవెంట్‌గా నిర్వహించి సక్సెస్ చేశాం.

ఆర్నెల కృషితో నిన్న ఈవెంట్‌ను సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించాం. తెలంగాణ గద్దర్ అవార్డ్స్ కమిటిని వేసుకుని అన్ని రూల్స్, రెగ్యులేషన్ పాటించి ఈ అవార్డులను అందజేశాం. తెలంగాణ ఆవిర్భావం నుంచి అవార్డులను ఇవ్వాలని అనుకుని 2014 నుంచి 2023 వరకు ఎంపికైన ఉత్తమ చిత్రాలకు, 2024లో ఉత్తమ నటీనటులతో పాటు సాంకేతిక నిపుణులకు అవార్డులు అందజేశాం. పారదర్శకంగా సినిమాలను, టెక్నిషి యన్స్‌ను అవార్డును ఎంపిక చేశాం. ఈ అవార్డుల వేడుకను బాధ్యతగా తీసుకున్నాం. నిన్న అవార్డు ఫంక్షన్ చాలా గ్రాండ్‌గా సక్సెస్‌ఫుల్‌గా జరిగినందుకు ఆనందంగా ఉంది. అవార్డు ఫంక్షన్ జరిగిన విధానం పై మంచి ఫీడ్‌బ్యాక్ వస్తుంది. అందరూ ప్రశంసిస్తున్నారు.

# రవితేజ, కిషోర్ తిరుమల కాంబో షూటింగ్ స్టార్ట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో తన కొత్త చిత్రం చరవితేజ76 తో మరోసారి తన సిగ్నేచర్ ఎనర్జీతో అలరించబోతున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇటీవల పూజా వేడుకతో ప్రారంభమైయింది. ప్రేక్షకులను ఆకట్టుకునే హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మించిన సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. రవితేజ, ఇతర ప్రధాన తారాగణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్ లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. దర్శకుడు కిషోర్ తిరుమల, రవితేజ ట్రేడ్‌మార్క్ కామిక్ టైమింగ్, మాస్ అప్పీల్‌తో కూడిన ఫుల్ లెంత్ ఫ్యామిలీ డ్రామాని






చిత్రాలను అందించే ఎస్.ఎల్.వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న చరవితేజ76 హ్యూమర్, ఎమోషన్స్ తో కూడిన హెూల్సమ్ ఎంటర్ టైనర్ గా వుండబోతోంది.

అఫీషియల్‌గా సెట్స్ పైకి వెళ్ళింది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా రాశారు. రవితేజ ఈ సినిమా కోసం చాలా స్టైలిష్ గా మేకోవర్ అయ్యారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. ధమాకా చిత్రానికి బ్లాక్‌బస్టర్ సంగీతం అందించిన భీమ్స్ సిసిరోలియో మరో బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కోసం రవితేజతో కలిసి పని చేస్తున్నారు.

# మెర్సీ కిల్లింగ్‌లో బేబి హారికకు గద్దర్ అవార్డ్



తెలంగాణ ప్రభుత్వం తెలుగు చిత్ర పరిశ్రమకు అందిస్తున్న ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డ్స్ లో మెర్సీ కిల్లింగ్ సినిమాలో నటించిన బేబి హారికకు ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టు కేటగిరిలో గద్దర్ అవార్డ్స్ వరించడం విశేషం. సాయి కుమార్, పార్వతీశం, ఐశ్వర్య, బేబి హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్ పై తెరకెక్కిన సినిమా "మెర్సీ కిల్లింగ్" సిద్ధార్థ్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మించిన ఈ సినిమాను శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పించారు. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫి అందించగా ఎం.ఎల్.రాజా సంగీతం సమకూర్చారు. గత ఏడాది ఏప్రిల్ 9న థియేటర్స్ లో విడుదలై మంచి విజయం సాధించి ప్రస్తుతం ఆహా ఓటిటిలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సందర్భంగా బేబి హారిక మాట్లాడుతూ...ఎమోషనల్ కథ కథనాలను సమాజంలో జరిగే కొన్ని సంఘటనలను తీసుకొని డైరెక్టర్ సూరపల్లి వెంకటరమణ మెర్సీ కిల్లింగ్ సినిమాను తీశారు, నన్ను నమ్మి ఈ సినిమాలో నాకు ప్రధాన పాత్ర ఇచ్చిన డైరెక్టర్ సూరపల్లి వెంకటరమణ గారికి కృతజ్ఞతలు, నాకు నటనలో ఎన్నో మెలుకవలు నేర్పించడమే కాకుండా తనకు కావాల్సిన కంటెంట్ ను నా దగ్గరనుండి రాబట్టుకున్నారు, ఈ గుర్తింపు రావడానికి నాకు దోహదపడ్డారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత బాల కామేశ్వరి గారికి కృతజ్ఞతలు, నాకు అవార్డ్ ప్రదానం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.



# విజయ్ మిల్టన్ దర్శకత్వంలో అమ్ము అభిరామి

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ రఫ్ నోట్ ప్రొడక్షన్ నిర్మాణంలో, ప్రముఖ దర్శకుడు మరియు సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంలో ఇప్పటికే పలువురు తారలు ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రేమిస్తే భరత్, సునీల్, పాలడబ్బా తదితరులు ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఇప్పుడు వీరి జాబితాలో ప్రముఖ తమిళ నటి అమ్ము అభిరామ్ చేరారు. తమిళ చిత్రలు రాట్సానన్, అసురన్ చిత్రంలో ఈ ఈమె తన అభినయంతో మంచి పేరు తెచ్చుకున్నారు. గోలీసోడా ఫ్రాంఛైజీగా ప్రముఖ దర్శకుడు, కెమెరామెన్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తన దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నాడు. గతంలో విజయ్ మిల్టన్ దర్శకత్వంలో వచ్చిన గోలీసోడా వెబ్ సీరిస్‌లో కూడా అమ్ము అభిరామి మంచి పాత్రను చేశారు. ఇది ఈ ఇద్దరి కలయికలో రెండో చిత్రం.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**